## ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని | యోగః | రో॥లు | యోగము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మృగ | ఆశ్లేష | హస్త | అనూ | ఉ.షా | శత | ఆనందః | 15 | కార్యసిద్ధి |
| భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | కాలదండ | 27 | కార్యసిద్ధి |
| కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | ధూమ్రః | 8 | ధననష్టం |
| రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవతి | ధాత్రీ | 4 | కార్యసిద్ధి |
| మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | సౌమ్యః | 30 | సర్వసౌఖ్యం |
| ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ధ్వాంక్ష | 5 | కార్యహాని |
| పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | ధ్వజ | 10 | కార్యసిద్ధి |
| పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | శ్రీవత్స | 3 | లాభం |
| ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | వజ్రః | 2 | కార్యహాని |
| మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ఆర్ద్ర | ముద్గర | 1 | కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | ఛత్ర | 3 | స్త్రీలాభం |
| ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | మిత్రమ్ | 5 | మిత్రలాభం |
| హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్లే | మానస | 2 | కార్యలాభం |
| చిత్త | జ్యేష్ఠ | అభి | పూభా | భర | ఆర్ద్ర | మఘ | పద్మః | 1 | ఐశ్వర్యప్రదం |
| స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | లంబః | 3 | కష్టం నష్టం |
| విశాఖ | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | ఉత్పాత | 4 | ద్రవ్యనాశం |
| అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | మృత్యుః | 10 | సర్వదర్శనం |
| జ్యేష్ఠ | అభి | పూ.భా. | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | కాల | 5 | అవమానం |
| మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | సిద్ధః | 7 | కార్యసిద్ధి |
| పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | శుద్ధి | 6 | పనియగును |
| ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్రే | హస్త | అనూ | అమృతమ్ | 2 | కార్యసిద్ధి |
| అభి | పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | ముసల | 8 | దుఃఖం |
| శ్రవ | ఉ.భా. | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | గదా | 40 | చెరుపు |
| ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | మాతంగః | 2 | అశ్వ,లాభం |
| శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | రాక్షసః | 9 | మిత్రకలహం |
| పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | చరః | 8 | దుర్వార్తలు |
| ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | స్థిర | 3 | మిశ్రమలాభం |
| రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | వర్ధమానః | 10 | శివదర్శనం |

## గౌరీ పంచాంగము

### పగటి ముహూర్తములు ఒక్కొక్కటి 1 1/2 గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2. | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3. | విషం | ఉద్యో | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4. | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5. | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6. | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 7. | అమృ | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| 8. | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి ముహూర్తములు ఒక్కొక్కటి 1 1/2 గం. ప్రమాణం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| 2. | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 3. | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 4. | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 5. | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 6. | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 7. | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 8. | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

### రాహుకాలము

| | | |
|---|---|---|
| ఆది | సా | 4.30 ల 6.00 |
| సోమ | ఉ | 7.30 ల 9.00 |
| మంగళ | మ | 3.00 ల 4.30 |
| బుధ | మ | 12.00 ల 1.30 |
| గురు | మ | 1.30 ల 3.00 |
| శుక్ర | ఉ | 10.30 ల 12.00 |
| శని | ఉ | 9.00 ల 10.30 |

### గుళికా కాలము

| | | |
|---|---|---|
| ఆది | మ | 3.00 ల 4.30 |
| సోమ | మ | 1.30 ల 3.00 |
| మంగళ | మ | 12.00 ల 1.30 |
| బుధ | ఉ | 10.30 ల 12.00 |
| గురు | ఉ | 9.00 ల 10.30 |
| శుక్ర | ఉ | 7.30 ల 9.00 |
| శని | ఉ | 6.00 ల 7.30 |

వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

## యమగండము

| | | | |
|---|---|---|---|
| ఆది | మ 12.00 ల 1.30 | గురు | ఉ 6.00 ల 7.30 |
| సోమ | ఉ 10.30 ల 12.00 | శుక్ర | మ 3.00 ల 4.30 |
| మంగళ | ఉ 9.00 ల 10.30 | శని | మ 1.30 ల 3.00 |
| బుధ | ఉ 7.30 ల 9.00 | | |

## జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగశిశువు జన్మించిన - 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన - 11 రోజులు పురిటిమైల.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే - తండ్రికి.
4. 7,8,9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకీయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్జ్యము, యమగండము, అతిగండము, రాహుకాలములో శిశువు జన్మించిన (దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతి చేయాలి. నామకరణం చేస్తే తప్పనిసరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా, స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

**ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.**
**ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసిక మైల పోదు.**

## నక్షత్ర జనన ఫలితాలు

| నక్షత్రం | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| అశ్విని | తండ్రికి దోషము | దోషం లేదు | దోషం లేదు | దోషము లేదు |
| భరణి | దోషము లేదు | దోషము లేదు | పురుష జననమైన తండ్రికి శిశువునకు, స్త్రీ జననమైన తల్లికి శిశువునకు దోషం | దోషము లేదు |
| కృత్తిక | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| రోహిణి | మేనమామకు దోషము | తండ్రికి దోషము | తల్లికి దోషము | దోషము లేదు |
| మృగశిర | దోషము లేదు | దోషము లేదు. | దోషము లేదు | దోషము లేదు |
| ఆరుద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పునర్వసు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పుష్యమి | మేనమామకు దోషము | తల్లిదండ్రులకు దోషము | దోషము లేదు | దోషము లేదు |
| ఆశ్లేష | దోషము లేదు | తండ్రికి దోషము | తల్లికి దోషము | తండ్రికి శిశువునకు దోషము |
| మఖ | శిశువునకు తండ్రికి దోషము | దోషము లేదు | మగ శిశువు జన్మించిన తండ్రికి దోషము | దోషము లేదు |
| పుర్వఫల్గుణి | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తర ఫల్గుణి | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| హస్త | దోషము లేదు | దోషము లేదు | పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి సామాన్య దోషము | దోషము లేదు |
| చిత్త | తండ్రికి దోషము | తల్లికి దోషము | సోదరులకు దోషము | దోషము లేదు |
| స్వాతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| విశాఖ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| అనూరాధ | దోషము లేదు | దోషము లేదు | దోషములేదు | దోషము లేదు |
| జ్యేష్ఠ | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము |
| మూల | పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని | పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము | పుత్రుడు జన్మించిన ధన నష్టము, పుత్రిక జన్మించిన పితృ పక్షమునకు నకు హాని కలుగును | పుత్ర జననమైన సామాన్య దోషము పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని |
| పూర్వాషాఢ | స్వల్ప దోషము | స్వల్పదోషము | దోషము లేదు | స్వల్పదోషము |
| ఉత్తరాషాఢ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శ్రవణం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ధనిష్ఠ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శతభిషం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పూర్వాభాద్ర | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరాభాద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| రేవతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | తండ్రికి దోషం |

**కొండకంటే నింద బరువైంది.**

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

## దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

| దిక్కులు | దిక్కులను పాలించువారు | దిక్పాలకుల భార్యలు | దిక్పాలకుల వాహనములు | నివసించు పట్టణములు | ధరించు ఆయుధములు |
|---|---|---|---|---|---|
| తూర్పు | ఇంద్రుడు | శచీదేవి | ఏనుగు | అమరావతి | వజ్రము |
| ఆగ్నేయము | అగ్నిహోత్రుడు | స్వాహాదేవి | పొట్టేలు | తేజోవతి | శక్తి |
| దక్షిణము | యముడు | శ్యామలాదేవి | మహిషము | సంయమని | దండము |
| నైరుతి | నైరుతి | దీర్ఘాదేవి | నరుడు | కృష్ణాంగన | కుంతము |
| పడమర | వరుణుడు | కాళికాదేవి | మకరము | శ్రద్ధావతి | పాశము |
| వాయవ్యం | వాయువు | అంజనాదేవి | లేడి | గంధనవతి | ధ్వజము |
| ఉత్తరము | కుబేరుడు | చిత్రలేఖ | గుఱ్ఱము | అలకాపురి | ఖడ్గము |
| ఈశాన్యం | సాంబమూర్తి | పార్వతీదేవి | వృషభము | కైలాసము | త్రిశూలము |

## ఆకస్మిక అదృష్టం, ధన లాభం, పుట్టుమచ్చల ఫలితాలు

పుట్టుమచ్చలు రెండు రకాలు. నల్లరంగు పుట్టుమచ్చలు, ఎరుపురంగు పుట్టుమచ్చలు. శరీర భాగంలో కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఏర్పడటం వల్ల ధన ప్రాప్తి, అదృష్టం కలుగుతాయని కొందరి నమ్మిక. పుట్టుమచ్చలకు సంబంధించిన శాస్త్రములో కూడా ఎన్నో విధాలుగా ఫలితాలు తెలియజేయ బడ్డాయి. ఈ పుట్టుమచ్చలు అదృష్టాన్ని మోసుకొస్తాయని ఎదురు చూడడం నిరాశకు దారి తీస్తుంది. మానవ జీవితంపై ఈ పుట్టుమచ్చల ప్రభావం శూన్యం. కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఉండడం వల్ల అందంగా కనిపించవచ్చు. ఇది కాదనలేని విషయం. కొన్ని పుట్టుమచ్చలు పెద్దవిగా ఉండి వికారంగా ఉంటాయి. మనిషి అందాన్ని చెడగొడతాయి. అలాంటి వాటిని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నిర్మూలించడం ఉత్తమం. జీవితంలో అదృష్ట దురదృష్టాలకు ఈ పుట్టుమచ్చలకు ఎంత మాత్రం సంబంధం లేదు.

## అవయవాలు అదురుట వలన ఫలితాలు ఏమిటి?

శరీరంలో వాతం-వేడి పైత్యం అధికంగానున్నప్పుడు లేక వాటి పాళ్ళు సక్రమంగా లేక సమతుల్యం లోపించినప్పుడు, కొన్ని తేడాలు రావడం సహజం. అప్పుడు శరీరం లోని అవయవాలు అదురుట జరుగుతుంది. కుడి కన్ను అదిరితే ఓ ఫలితం ఎడం కన్ను అదిరితే ఓ ఫలితం ఉంటుందని శాస్త్రము. ఈ శాస్త్రం నిర్ణయించే నాటి యుగ ధర్మం పరిస్థితులు – మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరు. మనుషులలో ఉన్న ఆధ్యాత్మిక శక్తి శరీరం, మనస్సులను ఆవరించి ఉండేవి. శరీరంలోని ప్రతికుండలి ఉద్దీప్తమై ఉండేది.

న్యాయానికి, ధర్మానికి, దేవుడికి దగ్గరగా నడిచిన జీవితాలు అవి. భవిష్యత్తును కొన్ని సందర్భాలలో "అశరీరవాణి" వినిపించేది. (**ఉదా :** కంసుని మరణహేతువు అశరీరవాణి తెలియజేయుట) ఆనాటి దేశకాలమాన పరిస్థితులను అనుసరించి మనుషులకు అంతర్గతంగా ఆధ్యాత్మిక శక్తి అధికంగా ఉండేది కనుక అవయవాలు అదురుట వలన ఫలితాలు – శాస్త్ర సమ్మతమైనది. ఆనాటి ధనుర్విద్యను కూడా ఓ ఉదాహరణకు తీసుకుంటే బాణం మనసు అనుకున్న చోటుకు వెళ్ళేది. మేఘాలు అగ్ని వర్షాలు, వాయు వర్షాలు కురిపించేవి. ఇప్పుడు ధనుర్విద్యతో వంద మీటర్ల లక్ష్యాన్ని ఛేదించడానికి వెయ్యి రకాల అగచాట్లు పడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. ధనుర్విద్య, పుట్టిన ఈ ఖండంలో ద్రోణాచార్యులు శిష్యులగు అర్జునుడు, మహారథుడైన కర్ణుడు పరాక్రమం చూపి ధనుర్విద్యకు, అధర్వణ వేదానికి ఎనలేని కీర్తితెచ్చారు. ఆనాటి పరిస్థితులు ఇప్పుడున్నాయా లేవు. ధనుర్విద్యలో (ఆర్చరీ)లో మన దేశం, ఖండం వెనుకబడి ఉన్నాయి. ఇతర దేశాల వారికి మెడల్స్ వచ్చినా, వాళ్ళు ఛేదించింది వంద మీటర్లు. మహా అయితే రెండు వందల మీటర్లు. దీనికి కారణం ఒక్కటే యుగధర్మం మారింది. కనుక అవయవాలు అదరటం వల్ల చెడు ఫలితాలు గాని మంచి ఫలితాలు గాని లేవు. ఇది పైత్య, వాత, పిత్త, వేడి సంబంధితమైనవిగానే గ్రహించాలి. ఆ మధ్య ఓ అమ్మాయి ఎడమ కన్ను అదిరింది. మంచి సంబంధం వస్తుందని అందుబాటులో ఉన్న సంబంధాన్ని తిరస్కరించినది. మంచి సంబంధం రాలేదు. ఉన్నది పోయింది. ఇంతవరకు పెళ్ళి కాలేదు. ఎడమ కన్ను మాత్రం అదురుతూనే ఉంది. తాళ్ళూరు గ్రామంలో ఓ పెద్దమనిషి కుడి కన్ను అదిరిందని, అదృష్టం పట్టనున్నదని భావించి పేకాటలో కూర్చున్నాడు. కళ్ళజోడు తప్ప అన్నీ పేకాటలో పోయాయి. కనుక ఇలాంటి అదురుళ్ళకు ఎలాంటి విలువ లేదు. కృషిచేసే వాళ్ళకు దైవానుగ్రహం, గ్రహస్థితి అనుకూలిస్తుంది. వాస్తవ పరిస్థితులు గమనించి నిర్ణయాలు తీసుకోండి. మేలు జరుగుతుంది.

## బల్లిపాటు శకునాలు – తొండపాటు శకునాలు

బల్లి శరీరం మీద ఏ భాగంలో పడినా ఎటువంటి చెడు ఫలితము లేదు. తినే పదార్థాలలోగాని, భోజనంలోగాని బల్లిపడితే ప్రమాదం. తగిన జాగ్రత్తలు అప్పుడు తీసుకోండి. తొండ శరీరంపై ఏ భాగంలో పడినా ఏ రకమైన మంచి ఫలితం గాని, చెడు ఫలితం గాని లేదు. తొండ కరిస్తే



Copyright © 2012 mulugu.com All Rights Reserved

ప్రమాదం కావచ్చు. వైద్యుడిని సంప్రదించుట మేలు. మనల్ని అనుక్షణం ద్వేషించే వ్యక్తులు మనసులో ఏదో పెట్టుకొని అభినందన పూర్వకంగా దీవించడం, కరచాలనం చేయడం, భుజం మీద చేయి వేయడం వంటి కృత్రిమ హావభావ నటనాచారుల పిల్ల చేష్టల వల్ల కొన్ని చెడు ఫలితాలు సంభవించవచ్చు. నా సెల్‌ఫోన్ ఎప్పుడూ రిపేరు వస్తుందిరా. నీ సెల్‌ఫోన్ టాప్. అస్సలు రిపేరు రాదు. దేనికయినా పెట్టిపుట్టాలిరా. ఇక అంతే. సెల్‌ఫోన్ 24 గంటల్లో పోతుంది. ఇలాంటి వైషమ్యం గలిగిన విషమనస్కులైన వ్యక్తులు ఎదురురావడం వల్ల, వీళ్ళ దృష్టి వల్ల ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది. నిత్యం ఇలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. శకునాలు వీళ్ళని బట్టి నిర్ణయించుకోగలిగితే మేలు. పాపం బల్లులూ - తొండలూ పురుగు మందు కొడితే చచ్చిపోయేవి. చిన్న చిన్న కీటకాలను తింటూ బతికేవి. వాటి వల్ల ఇబ్బందులు లేవు. విష మనస్కులై, స్నేహం నటించేవారే అసలైన శత్రువులు. వాళ్ల వల్లనే శుభాశుభాలు నిర్ణయించాలని నా అభిప్రాయం.

## వివాహం-పరిశీలించవలసిన ప్రాథమిక ముఖ్య అంశాలు తీసుకోవలసిన నిర్ణయాలు

వివాహం అనగానే అనేక విషయాలు చర్చకు వస్తాయి. అందులో జాతకాలు కలవడం కూడా ఒకటి. ఇటీవలి కాలంలో జాతకాలకు ప్రాముఖ్యత ఇవ్వడం అధికం అయింది. శాస్త్రపరంగా ప్రయోజనాలు పొందాలని జ్యోతిష శాస్త్రాన్ని నమ్మడంలో తప్పులేదు. వధూవరుల జాతకాలలో ప్రాథమిక అంశాలు, సూత్రాలు సరిపోవాలి. దశాబలం ఇద్దరికీ బాగుండాలి. దశలు శత్రు దశలు కారాదు. కొన్ని సందర్భాలలో షష్టాష్టకాలు ఉన్నా ఇబ్బంది లేదు. షష్టాష్టక దోషం అందరికీ, అన్నింటికీ వర్తించదు. ప్రపంచం నలుమూలలా దేశ విదేశాలలో, ఖండాతరాలలో వివాహం చేసుకునే ఆచారం ఉన్న రోజుల్లో, గణ పొంతన, యోని పొంతన అవసరపడేవి. ఇప్పుడు ఆ స్థితి లేదు. ఎక్కడైనా, భారతీయుల్ని, స్వరాష్ట్రం వాళ్ళనే చేసుకుంటున్నారు. వధూవరుల జాతకంలో నూటికి నూరుపాళ్ళు అన్నీ కలవడం అసాధ్యం. జరగని పని. పార్వతీ పరమేశ్వరులకే ఇది పరిమితం. ప్రాథమిక సూత్రాలు - ప్రాథమిక అంశాలు కలిస్తే చాలు. దశల బల విరోధం లేకుంటే - అన్యోన్యత బాగుంటుంది. వివాహం అంటేనే రెండు పరస్పర విరుద్ధమైన జాతకాల కలయిక అనునది ప్రధానంగా గుర్తుంచుకోవాల్సిన అంశము. యోని పొంతన ఆటవికులకు - ఆటవికులకు మధ్య సంబంధాల కొరకు పరిశీలించేది. జంతు పొంతన కూడా ఇదే. ఇవన్నీ ఇప్పుడు జాతకాలలో పరిశీలించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. పూర్వం ఆఫ్రికా ఖండంలో వివాహం చేసుకోవాలని నిశ్చయించినప్పుడు ఆ రాజు ఆస్థానంలోని విద్వాంసులు ఇవి పరిశీలించేవారు. మన ప్రాంతం, జాతి-కానప్పుడు ఈ విషయాలు పరిశీలించాలి. జ్యోతిష శాస్త్ర సలహాలు వివాహ సందర్భంగా ఉపయోగపడేవి. శాస్త్ర ప్రయోజనాలు సాధారణ జనులకు మేలు చేయడానికేనని గ్రహించాలి. దురదృష్టవశాత్తూ శాస్త్ర ప్రయోజనాలు - శాస్త్రం సరిగా తెలియనివాళ్ళ వల్ల, సామాన్య జనం నష్టపోతున్నారు. అది అవాంఛనీయం. వివాహం తప్ప మిగిలిన సందర్భాలలో కనిపించిన ప్రతివాళ్ళకూ మీ జాతకం చూపించి కాలక్షేపం చేసుకోండి. (అలవాటున్న వాళ్ళు) దయచేసి వివాహ సందర్భంగా జాతకాలు మాత్రం శాస్త్రం సక్రమంగా తెలిసిన సిద్ధాంతులకే చూపించండి. మీరు తీసుకునే నిర్ణయాల ప్రభావం మీ వంశంపై ఉంటుందని గ్రహించగలరు.

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము

*దోషము పారద్రోలి - సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ - వాస్తు దోషము*



*వున్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక - గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ట ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం - అటుకులు నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే అనారోగ్య నివారణకు - విద్యాభివృద్ధికి - గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణకు, ఆరోగ్యమునకు - స్త్రీల ఆరోగ్యానికి, వేపచెక్కతో, ఆకస్మిక ఉపద్రవ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు.*



Copyright © 2012 mulugu.com All Rights Reserved

### నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

| పేరు-మొదటి అక్షరం | నక్షత్రం-రాశులు | గణ | జంతువు | నాడి |
|---|---|---|---|---|
| చూ చే చో లా | అశ్విని 4పా మేషం | దేవ | గుర్రం | ఆది |
| లీ లూ లే లో | భరణి 4పా మేషం | మను | ఏనుగు | మధ్య |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం 2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మను | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం 3-4 పా మిథునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం జ్ఞ ఛ్ఛ | ఆరుద్ర 4పా మిథునం | మను | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిథునం 4వ పా కర్కాట | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మూ టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మనుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం 2-3-4పా కన్య | మను | గోవు | ఆది |
| పూ ష ణ త | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్ర 1-2పా కన్య 3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా | స్వాతి 4పా తుల | దేవ | దున్న | అంత్య |
| తీ తూ తే తో | విశాఖ 3పా తుల 4పా వృశ్చిక | రాక్షస | పులి | అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చిక | దేవ | లేడి | మధ్య |
| నో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యో భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మను | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1వపా ధనుస్సు 2-3-4పా మకరం | మను | ముంగిస | అంత్య |
| జూ జె జో జ | అభిజిత్ మకరం | - | - | - |
| ఖ ఖు ఖి ఖో | శ్రవణం 4పా మకరం | దేవ | కోతి | అంత్య |
| గా గి గూ గే | ధనిష్ఠ 1-2 పా మకర 3-4 పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1-2-3 పా కుంభం 4వ పా మీనం | మను | సింహ | ఆది |
| దూ ఞ ఝ థా | ఉ॥భాద్ర-4పా మీనం | మను | గోవు | మధ్య |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

## శ్రీ నందననామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

శ్రీ నందననామ సంవత్సర వైశాఖ శుద్ధ త్రయోదశి శుక్రవారం అనగా 4.5.2012 నుండి జ్యేష్ఠ శుద్ధ సప్తమి 28.5.2012 సోమవారం వరకు వాస్తు కర్తరీ. 28.5.2012 సోమవారం నాడు ఈ కర్తరీ త్యాగము అగును. ఈ కర్తరీ సమయంలో శంకుస్థాపన, గృహనిర్మాణ పనులు, గృహప్రవేశములు నిషిద్ధము.

## మౌఢ్యమి నిర్ణయం (మూఢమి)

**గురుమౌఢ్యమి- (ఏప్రిల్ 29 - మే 29 వరకు)** శ్రీ నందననామసంవత్సరములో 29.04.2012 ఆదివారం నుండి 29.05.2012 మంగళవారం వరకు గురుమౌఢ్యమి. 29.05.2012 నాడు గురుమౌఢ్యమి త్యాగమగును.

**శుక్రమౌఢ్యమి-(జూన్ 01- జూన్ 10 వరకు)** శ్రీ నందననామ సంవత్సరములో 01.06.2012 శుక్రవారం నుండి 10.06.2012 ఆదివారం వరకు శుక్రమౌఢ్యమి. 10.06.2012 నాడు శుక్రమౌఢ్యమి త్యాగమగును. ఈ శుక్రమౌఢ్యమి కారణంగా దేశారిష్ట సంఘటనలు జరుగుతాయి. జల ఉపద్రవాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవం. శాంతిభద్రతల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**శుక్రమౌఢ్యమి - (22.02.2013 - 23.04.2013 వరకు)** శ్రీ నందననామ సంవత్సర తేది 22.02.2013 శుక్రవారం నుండి శ్రీ విజయనామ సంవత్సర చైత్ర శుద్ధ ద్వాదశి 23.04.2013 మంగళవారం వరకు శుక్రమౌఢ్యమి. 23.04.2013 నాడు శుక్రమౌఢ్యమి త్యాగమగును.

## నర్మదానదీ పుష్కరాలు (17.05.2012 నుండి 28.05.2012 వరకు)

**పుష్కర నిర్ణయము -** శ్రీ నందననామ సంవత్సర వైశాఖ బహుళ ద్వాదశి 17.05.2012 గురువారం ఉ.9.34ని॥లకు గురువు, వృషభరాశి ప్రవేశముచే నర్మదానదీ పుష్కరములు ప్రారంభమగును. 17.05.2012 నుండి 28.05.2012 వరకు నర్మదా నదీ పుష్కరములు జరుగును. (12 రోజులు)



Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఈ పుణ్య దినములలో నర్మదానదిలో స్నానమాచరించుట పితృదేవతలకు పిండప్రదానములు, దానధర్మములు చేయుట మంచిది. నర్మదానదీ తీర ప్రాంతముల వారికి శుభకార్యములు నిషిద్ధము.

**మకర సంక్రమణ పుణ్యకాలం –** శ్రీ నందననామ సంవత్సర పుష్యశుద్ధ తదియ సోమవారం అనగా 14.01.2013 నాడు ఉ.6.59నిIIలకు శ్రీ సూర్యభగవానుడు (రవి) ఉత్తరాషాఢ నక్షత్రం ద్వితీయ పాదం, మకరరాశిలో ప్రవేశించుటచే మకరసంక్రమణం. ఉత్తరాయన పుణ్యకాలము ప్రారంభమగును. 14.01.2013 సోమవారం మకరసంక్రాంతి రోజున మన పితృదేవతలను శక్తి కొలది శాస్త్రానుసారంగా తృప్తిపరచుట చెప్పదగిన సూచన.

## శ్రీ నందననామ సంవత్సర గ్రహణములు 2012-2013

### 20.05.2012 - ఆదివారంనాడు సంపూర్ణ సూర్యగ్రహణం :

శ్రీనందననామ సంవత్సర వైశాఖ అమావాస్య 20.05.2012 ఆదివారం నాడు సంపూర్ణ సూర్యగ్రహణం. మేషరాశి నందు ఈ గ్రహణము ఏర్పడును. భారతదేశములో ఈ గ్రహణము కనిపించదు.

### 4.06.2012 - పాక్షిక చంద్రగ్రహణం :

శ్రీనందననామ సంవత్సర జ్యేష్ఠ పూర్ణిమ అనగా 04.06.2012 సోమవారం నాడు వృశ్చికరాశిలో, జ్యేష్ఠనక్షత్రంలో రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడును. ఈ గ్రహణము ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్, అమెరికాలలో కనబడును. భారతదేశములో గ్రహణ ముగింపు సమయంలో అత్యంత కాంతివిహీనంలో చంద్రుడు దర్శనమిస్తాడు. (సాయంత్రం 5గం॥ నుండి రాత్రి 7గం॥ల) వరకు ఉంటుంది.

### 13.11.2012 - సంపూర్ణ సూర్యగ్రహణం :

శ్రీనందననామ సంవత్సర అశ్వీయుజ అమావాస్య 13.11.2012 మంగళవారంనాడు రాహుగ్రస్త సంపూర్ణ సూర్యగ్రహణం. ఈ గ్రహణం తుల, వృశ్చికరాశులలో సంభవించును. భారతదేశములో ఈ గ్రహణం కనబడదు.

### 28.11.2012 - బుధవారంనాడు ప్రచ్ఛన్న చంద్రగ్రహణం :

శ్రీనందననామ సంవత్సర కార్తీక పౌర్ణమినాడు అనగా 28.11.2012 బుధవారంనాడు కేతుగ్రస్త ప్రచ్ఛాయా చంద్రగ్రహణం. రోహిణి నక్షత్రంలో, వృషభరాశిలో ఈ గ్రహణం సంభవించును. భారతదేశములో సా.5.38నిIIల నుండి రా.8.15 నిIIల వరకు గ్రహణ ప్రభావం ఉంటుంది. యూరప్, తూర్పు ఆఫ్రికా, ఆసియా, ఆస్ట్రేలియా ప్రాంతాలలో గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఆఫ్రికా, ఆస్ట్రేలియాలకు ప్రతికూల కాలం.

**గమనిక –** గ్రహణములు ఏ నక్షత్రములో సంభవించినా, ఏ రాశిలో సంభవించినను 27 నక్షత్రముల వారు, 12రాశుల వారు శివాలయంలో సర్పసూక్తసహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించుకోవడం చెప్పదగిన సూచన.

## వాస్తు - జ్యోతిష్యం

ఇల్లు కట్టుకునేటప్పుడు వాస్తు చూపించుకోవటం ఒక ఆనవాయితీ. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు వాస్తు మీద అభిమానం పెరిగింది. వాస్తు శాస్త్రవేత్తలు కొంతమంది జ్యోతిష్యం లేదు. గ్రహాలు లేవు. సర్వం వాస్తుమయమే అని ఘంటాపథంగా చెప్పి ప్రజల నుంచి ధనం బాగా రాబట్టారు. శాస్త్రం చెప్పి డబ్బు తీసుకోవడంలో తప్పులేదు. కానీ గోరంత వాస్తు శాస్త్రాన్ని కొండంతగా పర్వతాలుగా చూపించి ఆశ చూపి భయపెట్టడమే ధ్యేయంగా కొందరు శాస్త్రవేత్తలు నడుస్తున్నారు. ఇంజనీరు కావాలన్నా, డాక్టరుగా ఎదగాలన్నా వాస్తు సరిగ్గా ఉన్న ఇళ్ళలో ఉండాలని ఒక్కొక్క వృత్తికి ఒక్కొక్క ఇంటిలో ఉండాలని నిర్దేశించారు. జ్యోతిష శాస్త్రం అనంతమైనది జీవితంలో ప్రతి సందర్భంలోనూ అవసరమైనది. వాస్తు కూడా జ్యోతిష శాస్త్రాన్ని ఆశ్రయించుకున్నదే. ఎందుకంటే శుభలగ్నం లేకుండా శంకుస్థాపన చేయలేరు. సింహద్వారం పెట్టలేరు. హైదరాబాదు జంటనగరాలలో వాస్తు పేరిట విశృంఖల వ్యాపారం జరిగింది. లక్షలలో కాదు కోట్లలో వాస్తు శాస్త్రవేత్తలు సంపాదించారు. వీళ్ళు చెప్పిన విధంగా వాస్తు ప్రకారం నిర్మాణం చేసినా లక్షల అపార్ట్‌మెంట్‌లు నేడు శిథిలావస్థలో ఉన్నాయి. కొనే దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. బిల్డర్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వాళ్ళు తీవ్రంగా నష్టపోయారు. అంతకు ముందు వాళ్ళ జీవితం ఎంతో వైభవంగా ఉంది. వాస్తు ప్రకారం సరియైన ఇళ్ళలో ఉన్నా బిల్డర్‌లు, కాంట్రాక్టర్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు నూటికి తొంభైశాతం దివాలా తీశారు. ఇళ్ళుగానీ, భూములుగానీ కొనేవాళ్లు లేరు. ఒకప్పుడు లక్షలలో, కోట్లలో పలికిన అపార్టుమెంట్‌లు నేడు కొనే దిక్కు లేక జడలు విరబోసుకున్న దెయ్యాలాగా మిగిలి ఉన్నాయి. కొంతమంది బిల్డర్‌లు దేశం వదిలి పారిపోయారు. కొంతమంది ఎవరూ గుర్తుపట్టకుండా మారువేషాలలో తిరుగుతున్నారు. సెల్‌ఫోన్‌లు స్విచ్ ఆఫ్ అయిపోయాయి. కొంతమంది ఆత్మహత్య చేసుకున్నారు. కొంతమంది ఐ.పి. పెట్టారు. మరికొంతమంది ఊళ్ళు వదిలి పారిపోయారు. అపార్ట్‌మెంట్‌లు కట్టలేక, వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి వాస్తు శాస్త్ర వైభోగం ఏమైనట్లు ? వాస్తు శక్తి ఎందుకని అపార్టుమెంట్‌లను కొనిపించ లేకపోతుంది. శాస్త్రం అంటూ ఒకటి ఉంటే సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నా అది జరిగి తీరాలి కదా! పోనీ ఫలానా అప్పుడు అమ్ముడు పోతాయి. అని ఫలానా అప్పుడు అమ్ముడు పోవు అని వాస్తు శాస్త్రం ఎందుకు చెప్పలేకపోయింది ?

MULUGU.COM



Copyright © 2012 mulugu.com All Rights Reserved

వాస్తు శాస్త్రానికి ఎటువంటి శక్తి ప్రభావం లేదని చెప్పటానికి కొన్ని వేల ఉదాహరణలు ఉన్నాయి. ఉదాహరణకు ముఖ్యమైన విషయం గౌరవనీయులు దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు హైదరాబాదులోని సోమాజీగూడ సి.యమ్. క్యాంపు ముఖ్యమంత్రి కార్యాలయంలో నివసించారు. ఆయన ఎలాంటి వాస్తు మార్పులు చేయలేదు. అదే ఇంట్లో ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు, ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్ ప్రమాదానికి గురి అయ్యారు. మనిషి జీవితాన్ని నిర్దేశించేది జ్యోతిష్యమే గానీ వాస్తు కాదు. ఆయన రాహుమహర్దశలో ముఖ్యమంత్రి అయ్యారు. రాహుమహర్దశలో కేతువు అంతర్దశలో హెలికాప్టర్ ప్రమాదం సంభవించింది. ఈ విషయాన్ని జ్యోతిష శాస్త్రం ఒక సంవత్సరం ముందుగానే సూచించింది. వాస్తు శాస్త్రం ఏనాడు ఇలాంటి విషయాలు చెప్పలేదు. వాస్తును గుడ్డిగా నమ్మితే వచ్చేవి దుష్ఫలితాలే. ఇది కొంతమంది వాస్తు శాస్త్రవేత్తలను దృష్టిలో ఉంచుకుని చెప్పడం జరిగింది. కనుక ఇప్పటికి అయినా జ్యోతిష్యం గురించి నిత్యం విమర్శించే వాస్తు శాస్త్రవేత్తలు (కొందరు) వీధుల పాలు అయి అగచాట్లు పడుతున్న బిల్డర్‌లకు వారి వద్ద నుండి తీసుకున్న ధనాన్ని తిరిగి ఇస్తే కొంతమేలు. కనీసం మానవీయ కోణం అయినా కనబడుతుంది. ఎందుకంటే శాస్త్ర సంబంధం అయినటువంటి ఫలితం ఏమీ లేదు గనుక గౌరవనీయులైన దివంగత ముఖ్యమంత్రిగారు రెండుసార్లు ముఖ్యమంత్రి అవుతారని జ్యోతిష శాస్త్రమే చెప్పడం గమనార్హం.



## స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు



వివాహం కాని కన్యలు, వివాహితులు అయిన స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. వితంతువులు రుద్రాక్షలు ధరించవచ్చు. భర్త ఉన్న స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. ఇది శాస్త్ర విరుద్ధం. ఇది శైవ మత ప్రబోధిని. భర్త లేని స్త్రీలు అనగా వితంతువులు రుద్రాక్ష మాల ధరించవచ్చు. జపం చేసుకొనవచ్చు. చిన్న పిల్లలు, పురుషులు, ఏ వయస్సు వారు అయినా నిస్సంకోచంగా ధరించవచ్చు. కొన్ని కొన్ని రుద్రాక్షలు ధరించినప్పుడు నియమాలు పాటించాలి. ఇది శైవమత గ్రంథాలలో, శైవాగమంలో రుద్ర సంహిత, లింగార్చన, పాశుపత మంత్ర విధి, మహాశివ పురాణం మొదలైన చాలా శైవ మత గ్రంథాలలో స్త్రీలు రుద్రాక్షలు ధరించకూడదు అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎంతోమంది శైవమతాచార్యులు ఈ విషయాన్ని తెలియజేశారు. నా అనువంశిక పరిజ్ఞానంలో షట్కాలు, శివ పూజా దురంధరులు అయిన మా తాత, ముత్తాతలు యావత్తు బంధుకోటి ఈ విషయాన్ని ధృవీకరించారు. ఇందులో మరో వివరణ కూడా ఉంది. శైవులు, వీరశైవులు, ఆరాధ్యులు, పండిత ఆరాధ్యులు, నియోగి లింగధారులు, జంగం దేవరులు, లింగాయితులు, లింగబలిజలు, ఒక్క లింగలు, విశ్వబ్రాహ్మణులు, పద్మశాలీలు ఈ కులముల యందు జన్మించిన స్త్రీలకు రుద్రాక్ష ధరించే అధికారం కలదు. కొక్కెం వేసుకున్న ఒక రుద్రాక్ష మాత్రమే ధరించాలి. లింగధారణ అనంతరం రుద్రాక్షమాల ధరించవచ్చు. ఇటీవల ఎంతోమంది ఈ విషయమై అడుగుతున్నారు. కనుక పాఠకులకు ఈ వివరణ ఇవ్వటం జరిగింది.

## శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి

1) అష్టగణపతి పీఠం : వాస్తు దోషాలు నశిస్తాయి. అనవసర వివాదాలు పోతాయి.

2) ఇంద్రాణి రూపు : రూపును మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్ర గ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి.

3) కాలభైరవ రూపు : మెడలో ధరించాలి. శని దోషం పోయి జనాకర్షణ ఏర్పడుతుంది.

4) మేధా దక్షిణామూర్తి రూపు : రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమమైనది.

5) శక్తి కంకణం : వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యా రంగంలో మంచి స్థితి.

6) పాశుపత కంకణం : ఉద్యోగప్రాప్తి – వివాహప్రాప్తి – ఆరోగ్యప్రాప్తి – విఘ్నాలు నశిస్తాయి.

7) మహాపాశుపత కంకణం : శక్తివంతమైనది. ఉత్తమమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు.

8) సౌర కంకణం : రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం.

9) కుబేర కంకణం : మంచి శకునం – డబ్బులు దాచే చోట, వ్యాపార ప్రదేశంలో ఉంచటం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు.

www.mulugu.com
H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
ఫోన్. 040-65891748, 9014126121.



Copyright © 2012 mulugu.com All Rights Reserved
MULUGU.COM

# షష్ఠాష్టమ వ్యయాలలో వివిధ గ్రహాలు, ఫలితాలు తరణోపాయాలు (6,8,12)

## 1. రవి

**రవి షష్ఠమం (6)** - చట్టపరమైన కోర్టులకు సంబంధించిన వివాదాలు, ధన వ్యయం, ప్రభుత్వపరంగా ఆటంకాలు, ఇబ్బందులు, మాటవినని సంతానంవల్ల చిక్కులు.

**నివారణోపాయాలు** - దేవాలయాలకు, అన్నార్తులకు, గోవులకు దాన ధర్మాలు చేయండి.

**రవి అష్టమం (8)** - శారీరక సంబంధమైన అనారోగ్యం వెంటాడుతుంది. ఆర్థిక సమస్యలు, పరస్త్రీల వలన చిక్కులు.

**నివారణోపాయాలు** - నల్లని ఆవుని పూజించండి. ఆవుపాలతో ఈశ్వరాభిషేకం చేయించండి. దేవాలయాలలో గోధుమతో చేసిన ప్రసాదం నైవేద్యానంతరం పంచి పెట్టండి.

**రవి వ్యయం (12)** - మానసిక ఆందోళన,చిక్కు సమస్యలు, కళ్ళకు సంబంధించిన ఇబ్బందులు, సంతానం కలగడంలో ఇబ్బందులు.

**నివారణోపాయాలు** - ఆవుని పూజించండి, ఇంటిలో పూజామందిరం, గదిని ఏర్పాటు చేసి శుభ్రంగా ఉంచండి. నిత్య పూజ రక్షిస్తుంది. కోతులకు ఆహారం ఇవ్వండి.

## 2. చంద్రుడు

**చంద్ర షష్ఠమం(6)** - మాతృ సంబంధమైన ఎడబాటు, చిక్కులు, భార్యకు లేదా తనకు దంపతులలో కంటి దోషాలు, మానసిక వత్తిడులు.

**నివారణోపాయాలు** - శనగలు, గోధుమలతో తయారు చేసిన ప్రసాదం నైవేద్యానంతరం వితరణ చేయండి. అరటిపండ్లు పంచిపెట్టండి. కలిగినవారు స్మశానంలో నీటి పంపు, బావికి సహాయపడండి.

**చంద్ర అష్టమం (8)** - విద్యా విషయ ఆటంకాలు, తరుచూ ఆరోగ్య సమస్యలు, నిరుద్యోగ బాధలు గుర్తింపు లేకపోవడం, సంతాన సంబంధిత చిక్కులు తరచూ ఆర్థిక బాధలు.

**నివారణోపాయాలు** - శ్రాద్ధ కర్మలను చక్కగా నిర్వర్తించండి. పూర్వీకుల చిత్రపటాలకు తండ్రి, తాత, నాయనమ్మలకు నిత్యం పూలు సమర్పించండి. దేవాలయాలలో, బెల్లం, గోధుమలు ప్రసాదం పంచండి. ఆసుపత్రులలో వసతుల కోసం సాయపడండి. రోగుల కోసం సాయపడండి.

**చంద్ర వ్యయం(12)** - నిద్రలేమి, సుఖం తక్కువ, నీలాపనిందలు, తనకోసం చేసిన శ్రమ వృధా, చదువుకు, ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు.

**నివారణోపాయాలు** - తల్లి, అక్క, అమ్మమ్మల అశీర్వాదం నిత్య పొందండి. మంచినీరు దానం చేయండి. బంగారు ఆభరణాలను ధరించండి.

## 3. కుజుడు

**కుజ షష్ఠమం (6)** - సోదర సోదరీమణులకు ఇబ్బందులు, పిరికితనం వల్ల ఎదురయ్యే సమస్యలు, ఆలస్యంగా సంతానం పొందటం, సంతానానికి సంబంధించి చిక్కులు, మానసిక వత్తిడి.

**నివారణోపాయాలు** - గోవులకు వారానికి ఒకసారి (మంగళవారం) ఆహారాన్ని ఇవ్వాలి. బాలికలున్న అనాథ శరణాలయాలలో పాలు పంచండి. బియ్యం దానం చేయాలి. ఎవరి వద్దా ఉచితంగా ఏ వస్తువు తీసుకొనరాదు.

**కుజ అష్టమం (8)** - ఆవేశం, తొందరపాటు వల్ల చికాకులు ముఖ్యమైన వ్యక్తులతో కలహం, కుటుంబంలో అశాంతి, ఆలస్య వివాహం, వివాహానికి చిక్కులు.

**నివారణోపాయాలు** - ఆవులకు, కుక్కలకు గోధుమలతో చేసిన ఆహారం పెట్టండి. బెల్లం, పెసలు, బియ్యం, అనాథ ఆశ్రమాలకు, దేవాలయాలకు దానం చేయండి. బెల్లం, నువ్వులు కలిపిన చిరుతిండిని పేదపిల్లలకు పంచండి.

**కుజ వ్యయం(12)** - బంధుగణం వల్ల చికాకులు, నీలాపనిందలు, దంపతుల మధ్య కలహాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లోపం, మాటల వలన ఇబ్బందులు, ఆయుధాలవల్ల గాయాలు.

**నివారణోపాయాలు** - దేవాలయంలో తీపి వస్తువులు ప్రసాదంగా ఇవ్వండి. మంచి ముత్తయిదువులకు తేనె దానం చేయండి. తీపి వస్తువులను (గోధుమలతో చేసినవి) పెంపుడు జంతువులకు తినిపించండి. ఆయుధాలు అందుబాటులో ఉంచకండి. మరిన్ని విషయాలకు అంగారకుడు పుస్తకంలో చూడండి.



MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

## 4. రాహువు

**రాహు షష్ఠమం (6)** – సంఘంలోని ప్రముఖ వ్యక్తులతో విభేదాలు, సంతానం విషయంలో ఇబ్బందులు, గోళ్ళు, ఎముకలకు సంబంధించిన వ్యాధులు, చికాకులు, మిత్రుల వల్ల చికాకులు, దొంగల భయం ఉంటుంది.

**నివారణోపాయాలు** – సరస్వతీ దేవిని ఆరాధించండి, నీలి రంగు పూలతో శనిని, రాహువుని ఆరాధించాలి. తుమ్మిపూలను శివాలయానికి ఇవ్వండి. చీమలకు నల్లనువ్వులు, బెల్లం ఆహారంగా ఇవ్వండి. దేవాలయంలో రాహు, కేతువులను ప్రతిష్ఠించండి.

**రాహు అష్టమం(8)** – అప్పులు, భూతగాదాల వల్ల ఇబ్బందులు, కోపం వల్ల సమస్యలు, కుటుంబంలో కరువైన అన్యోన్యత, వృత్తి, ఉద్యోగాలకు ఆటంకాలు, ప్రమాదాలు.

**నివారణోపాయాలు** – బుధవారంనాడు అన్నదానం చేయండి. గోశాలను దర్శించండి. ఆహారం ఇవ్వండి. గోప్రదక్షిణం మేలు. శివారాధన, దుర్గాపూజ మంచిది.

**రాహు వ్యయం(12)** – నీచ స్నేహాల వల్ల ప్రతిబంధకాలు, శత్రువుల పోటీ, ప్రతి చోటా అడ్డంకులు వస్తాయి. చెడు అలవాట్లకు బానిస, శ్రమకు తగ్గ ఫలం ఉండదు. మితిమీరిన ఖర్చు.

**నివారణోపాయాలు** – ప్రతి రోజూ ఇంటిలో దుర్గాపూజ, పుష్పార్చన చేయండి. ఎర్రని ఫలాలు దానం చేయండి. చెల్లెలకు లేదా అక్కకు పసుపు కుంకుమ, చీర ఇవ్వండి. వత్తులు, కర్పూరం, నూనె, గుడిలో ఇవ్వండి. రాహు ప్రతిష్ఠ మంచిది.

మరిన్ని విషయాలకు **“ రాహుకేతువులు సమస్త ప్రభావాలు ”** పుస్తకంలో చూడండి.

## 5. గురువు

**గురు షష్ఠమం(6)** – తండ్రి, తాతల వలన రావలసిన ఆస్తుల విషయాలలో ఆటంకాలు. సంతానం అభివృద్ధి విషయాలకు, ఆటలకు, ఆందోళన. పితృవర్గం వలన చికాకులు, ధననష్టం ఉంటుంది. గుండెకు సంబంధించిన అనారోగ్యం.

**నివారణోపాయాలు** – గణపతి పూజ, దేవాలయాలలో శనగలు,బెల్లం ఇవ్వాలి. వృద్ధులను సేవించండి. విభూది ధరించండి.

**గురు అష్టమం (8)** – అనవసరపు శిక్షలు, ప్రభుత్వ సొమ్ముకు జవాబు దారి అవుతారు. బాధ్యతలు ఎక్కువ అవుతాయి. సంఘంలో అవమానాలు, తండ్రి ఆరోగ్యానికి విపరీత వ్యయం.

**నివారణోపాయాలు** – సాధువులకు భోజనానికి సహాయం చేయండి. స్మశానంలో మొక్కలు నాటండి. ముఖ్యంగా రావి చెట్టు పెంచేలా చూడండి. శివాలయాలలో పసుపు వితరణ చేయండి. గోవులను పేదవారిని ఆదరించండి.

**గురు వ్యయం(12)** – ఇంటిలో దొంగతనాలు, దైవం పట్ల నిర్లక్ష్యం, ధన సంబంధమైన చిక్కులు, శత్రువులు ఎక్కువగా ఉంటారు. చెడ్డ ఆలోచనలు, మానసిక ఆందోళన.

**నివారణోపాయాలు** – చెడు అలవాట్లకు దూరంగా ఉండండి. శివాలయంలో 4 సోమవారాలు రుద్రాభిషేకం చేయించండి. రోజుకి 111 సార్లు పంచాక్షరి పఠించండి. ప్రతి రోజూ ఏదో ఒకదానం (సహాయం ) అవసరార్థులకు చేయండి. (కార్యరూపంలోనయినా)

## 6. శని

**శని షష్ఠమం(6)** – తక్కువ స్థాయి వ్యక్తుల వలన కష్టాలు. బంధువైరం, సోదరులతో ఆస్తి తగాదాలు, ఆటంకాలు, ఆపదలు, వృత్తి, వ్యాపారాలలో అడ్డంకులు, కష్టాలు, ఆఖరి (చివరి) సంతానంతో ఇబ్బందులు.

**నివారణోపాయాలు** – నల్లని నువ్వులు, చెప్పులు, గొడుగు, నువ్వులు దానం చేయండి. మద్య మాంసాలు మానండి. పాములకు, నల్లకుక్కలకు ఆహారం ఇవ్వండి. 8 సోమవారాలు శివాభిషేకం చేయించండి.

**శని అష్టమం(8)** – తండ్రి ఎడబాటు, దంపతుల మధ్య విభేదాలు, తరచూ ప్రమాదాలు, సోదర, సోదరీమణులతో అభిప్రాయ భేదాలు, కంటి జబ్బులు, శారీరక అనారోగ్యం.

**నివారణోపాయాలు** – మినుము, నువ్వులు, నువ్వుల నూనె, దానం చేయండి. రోజూ ఆంజనేయస్వామికి నువ్వుల నూనెతో దీపారాధన చేయండి. కుక్కలకు, కోతులకు అపకారం చేయకండి. ఆహారం ఇవ్వండి.

**శనివ్యయం(12)** – దుర్వ్యయం, తల్లిదండ్రుల వలన ఇబ్బంది, పితామహా, మాతామహులను తల్లిదండ్రులతో పాటు సేవించండి. మాంసం, గ్రుడ్లు తినకండి. వృద్ధ దంపతుల ఆశీర్వాదం పొందండి. కాడగల కూరలను దానం చేయండి. శివాలయం, హనుమాన్ ఆలయాలలో ప్రతి నెలా నువ్వుల నూనె దీపారాధనకు ఇవ్వండి.



Copyright © 2012 mulugu.com All Rights Reserved
MULUGU.COM

## 7. బుధ

**బుధ షష్ఠమం(6)** - విలాసాలకు సంపాదించింది ఖర్చవుతుంది. నిలకడలేని ఆలోచనలు, వృత్తిలో తరచూ మార్పులే. తల్లితో విభేదాలు, కొన్ని రహస్య వ్యాపారాలలో నష్టం. ఆదాయపన్ను బాధలు.

**నివారణోపాయాలు** - పాలు పసిపిల్లలకు అందించండి. ఉత్తర ద్వారం ఇంటిలో ఉండవద్దు. అష్టాక్షరి మంత్రం రోజూ 111 సార్లు జపించండి. వెంకటేశ్వర స్వామి ఆలయాలను ప్రతి శనివారం దర్శించండి.

**బుధ అష్టమం (8)** - ఎవరికీ రాని సమస్యలు, చికాకులు, ఆర్థికంగా ఒడిదుడుకులు నరాల వ్యాధి కళ్ళ జబ్బులు అనివార్యం. వ్యాపారంలో నష్టాలు, చట్టపరమైన ఇబ్బందులు.

**నివారణోపాయాలు** - పెసలు, పెసలతో చేసిన నైవేద్యం గుడిలో పంచండి. బెల్లం, తేనె వృద్ధాశ్రమాలలో ఇవ్వండి. అమ్మవారిని (వాసవి, దుర్గా) ప్రతి శుక్రవారం సేవించండి.

**బుధవ్యయం (12)** - నిద్ర, మనశ్శాంతి కరువవుతుంది. తరచూ సమస్యలు అనారోగ్యం, ఆసుప్రత్రులకు అధిక ఖర్చు, సంతాన పరమైన చిక్కులు.

**నివారణోపాయాలు** - విభూది, కుంకుమ ధరించండి. వైష్ణవాలయాలను దర్శించండి. జూదానికి దూరంగా ఉండాలి.

## 8. కేతు

**(కేతు)షష్ఠమం(6)** - నిర్మొహమాటంగా మాట్లాడి ఇబ్బందులు కొని తెచ్చుకుంటారు. మాతృ సంబంధిత వర్గీయుల వలన చికాకులు, పెంపుడు జంతువుల విషయంలో, విష జంతువుల వల్ల జాగ్రత్తగా ఉండాలి.

**నివారణోపాయాలు** - విష్ణు సహస్రనామ పారాయణ చేయండి. ప్రతి సంవత్సరం తీర్థయాత్ర (తిరుమల) చేయండి. వీలయితే నడిచి మంచినీరు అవసరం అయినచోట అందించండి. వెంకటేశ్వరుని ఆలయంలో ప్రదక్షిణలు చేయండి. (ప్రతిశనివారం).

**(కేతు)అష్టమం (8)** - తనకోపమే తన శత్రువు. ఇతరుల చేతిలో మోసపోవటం, క్రిమినల్ కేసులలో ఇరుక్కోవటం, భార్యకు అనారోగ్యం, సంతాన ఇబ్బంది, పైల్స్ వ్యాధి.

**నివారణోపాయాలు** - పసుపు, కుంకుమ, పసుపు వస్త్రాలు గుడిలో ఇవ్వండి. ప్రతి నిత్యం కుంకుమ, తిలకం ధరించండి. ఆవుకు క్యారెట్స్ తినిపించండి.

**(కేతు)వ్యయం 12)** - 12వ ఇంటిలో కేతువు మంచి చేస్తాడు. ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఇస్తాడు. గుళ్ళు గోపురాలకు ఖర్చు చేయిస్తాడు. దాన, జప, హోమాలకు ఖర్చు అవుతుంది.
మరిన్ని విషయాలకు " **రాహుకేతువులు సమస్త ప్రభావాలు** " పుస్తకంలో చూడండి.

**నివారణోపాయాలు** - కుక్కలకు, కాకులకు, గోవులకు ఆహారం ఇవ్వండి. షిరిడిసాయిని, గణపతిని సేవించండి. అనాథలకు రొట్టెలు పంచండి.

## 9. శుక్ర

**శుక్ర షష్ఠమం(6)** - క్రమశిక్షణా రాహిత్యం, భృగుషట్కదోషం వల్ల ఆలస్య వివాహం. స్త్రీలకు ఇబ్బందులు, ఆస్తి తగాదాలు, చదువుకు ఆటంకాలు, తండ్రివల్ల చికాకులు, ధన నష్టం సంభవం,

**నివారణోపాయాలు** - తెల్లని ఆవుని పూజించండి. ఆవుపాలు, పెరుగు, నెయ్యితో మహాశివుని అభిషేకించండి. గంధం, కుంకుమ ధరించండి. అగరబత్తీలు, సుగంధ ద్రవ్యాలను దేవీ ఆలయంలో సమర్పించండి. (గంధం, పన్నీరు)

**(శుక్ర) అష్టమం(8)** - తగాదాలు, శారీరక అనారోగ్యం, పరస్త్రీ వ్యామోహం వల్ల చిక్కులు. ఎంత సంపాదించినా ఆర్థిక సమస్యలుంటాయి. నోటి మాటల వల్ల ఇబ్బందులు.

**నివారణోపాయాలు** - గోశాలలో ఆహారం ఇవ్వండి, తెల్లని ఆవుపాలతో శివాభిషేకం చేయండి. క్యారెట్‌ని గోవులకు, పేదలకు బియ్యం పంచండి. దాన, ధర్మాలు చేతనయినంత సాగించండి.

**(శుక్ర)వ్యయం(12.)** - విలాసవంతమైన పనులకు ధనవ్యయం, భోగభాగ్యాలకు దుర్వ్యయం, రాజకీయాలలో రాణించవచ్చు. స్త్రీల సహవాసాలతో ఇబ్బందులు ఎదురవుతాయి.

**నివారణోపాయాలు** - గోదానం, గో సేవ, గోశాలలకు ఆహారం ఇవ్వడం మంచిది. తులసి చెట్టును పెంచి పూజించండి. నిత్య దీపారాధన, ఆవునెయ్యితో ఈశ్వరాభిషేకం చేయించండి.
మరిన్ని విషయాలకు " **శుక్రుడు** " పుస్తకంలో చూడండి.

V V V

**రకరకాల వాహనాలమీద మక్కువకు శుక్రుడే కారకుడు.**

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

# రుద్రాక్ష స్వరూపములు - ధారణ

సర్వదేవతలకు ప్రియమైన రుద్రాక్ష గోళాకారము కలిగిన ఫలము యొక్క విత్తనము. దీనికి ఒక వైపు నుండి రెండో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధ రకాలుగా పేర్కొనబడ్డాయి. రుద్రాక్ష మహిమ, ప్రభావము మరియు గుణములు వాటి ముఖసంఖ్య ఆధారంగా తెలుపుతూ, ఒక్కొక్క తరహా రుద్రాక్షని ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను; ఒక్కొక్క అద్భుతగుణం ఉన్నట్లు మన పురాణ గ్రంథాలలో చెప్పబడినది.

**ఏకముఖి రుద్రాక్ష (1)**



ఏకముఖి రుద్రాక్ష అనగా ఒకే ఒక ముఖముగల రుద్రాక్ష. దీనికి ఒకే ఒక ధార ఉంటుంది. ఏకముఖ రుద్రాక్ష సాక్షాత్తు పరమశివుని యొక్క ప్రతిరూపము. ఏకముఖ రుద్రాక్ష మహత్తు, శక్తిని వర్ణింప సాధ్యము కాదు. ఇది సాక్షాత్తూ శివుని స్వరూపానికి ప్రతీక కాన, దీనిని ధరించినవారికి, కలిగియున్నవారికి ఏ విషయములోను కొరత ఉండదు. భక్తి ముక్తి రెండూ పొందవచ్చును. వ్యక్తి వికాసం, జ్ఞాన సమృద్ధి, సంపద సమకూరుతాయి. బ్రహ్మహత్యాది పాతకములు దూరమగును. సర్వ ఉపద్రవములు తొలగిపోయి, సర్వ మనోవాంఛలు తీరును. శారీరక, మానసిక రోగములన్నింటి నుంచి విముక్తి కలిగించును. పదోన్నతి సంఘములో పేరుప్రతిష్ఠలు ఇనుమడింపజేయును. ఈ రుద్రాక్ష పూజింపబడు గృహము లక్ష్మీ నివాసము.

**ద్విముఖి రుద్రాక్ష (2)**



ద్విముఖి రుద్రాక్ష అనగా రెండు ముఖముల రుద్రాక్ష. దీనికి రెండు ధారలుంటాయి. ఇది అర్ధనారీశ్వర స్వరూపానికి సంకేతం. శివభక్తులకు ఈ రుద్రాక్ష ధరించుట చాలా అనుకూలమైనది. దీనిని ధరించుట వలన చెడు కోర్కెలను నశింపచేసి మనస్సుకు ఏకాగ్రత, మానసిక శాంతి, తత్త్వజ్ఞానము పెంపొందించును. సర్వపాప హరణము గావించి మోక్షము మరియు వైభవములు కలుగజేయును.

**త్రిముఖి రుద్రాక్ష (3)**



త్రిముఖి రుద్రాక్ష అనగా మూడు ముఖముల రుద్రాక్ష. దీనికి మూడు ధారలుంటాయి. ఇది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపము. దీనిని ధరించుట వలన మృత్యుభయముండదు. ఇష్టదేవతకు ప్రీతిపాత్రులగుదురు.

**చతుర్ముఖి రుద్రాక్ష (4)**



చతుర్ముఖి రుద్రాక్ష అనగా నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి నాలుగు ధారలుంటాయి. ఇది బ్రహ్మదేవుని స్వరూపము. చతుర్ముఖి రుద్రాక్షధారులు సృష్టికర్తయైన బ్రహ్మదేవుని కృపకు పాత్రులగుదురు. ఈ రుద్రాక్షను కుడిచేతికిగాని, శిఖయందు గాని ధరించవలెనని అగ్ని పురాణం చెబుతున్నది. దీనిని ధరించినచో గ్రహణశక్తిని బాగా పెంపొందించును. మానసిక రుగ్మతలను తగ్గించును. విద్యార్థులకు బాగా ఉపయోగపడును.

**పంచముఖి రుద్రాక్ష (5)**



పంచముఖి రుద్రాక్ష అనగా అయిదు ముఖముల రుద్రాక్ష. దీనికి అయిదు ధారలుంటాయి. ఇది శివుడి స్వరూపముగా భావించే కాలాగ్ని రుద్రుడు. ఇది పంచభూతముల రూపము. దీనిని ధరించినవారు శివుని కృపను పరిపూర్ణముగా పొందగలరు.

**షణ్ముఖి రుద్రాక్ష (6)**



షణ్ముఖి రుద్రాక్ష అనగా ఆరు ముఖముల రుద్రాక్ష. దీనికి ఆరు ధారలుంటాయి. ఇది స్కందునితో సమానము. ఇది కార్తికేయ (కుమారస్వామి) స్వరూపము. దీనిని ధరించిన బ్రహ్మహత్యాది పాపములు దూరమగును. సర్వసుఖములు ప్రాప్తించును. టి.బి., రక్తపోటు (బ్లడ్‌ప్రెషర్), ఆస్త్మా, గ్యాస్ట్రబుల్ వంటి జబ్బుల నుండి కాపాడుతుంది. అంతేకాక జ్ఞానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కలుగును. విద్యార్థులకు చాలా ఉత్తమమైనది.

**సప్తముఖి రుద్రాక్ష (7)**



సప్తముఖి రుద్రాక్ష అనగా ఏడు ముఖములు గల రుద్రాక్ష. దీనికి ఏడు ధార లుంటాయి. సప్తముఖి రుద్రాక్ష లక్ష్మీ స్వరూపమనియు, సప్తర్షుల స్వరూపమనియు చెప్పబడినది. దీనిని ధరించినవారు లక్ష్మీ కటాక్షమును పొందినవారై వ్యాపార ఉద్యోగములందు ఉన్నత స్థానమును పొందెదరు.

**అష్టముఖి రుద్రాక్ష (8)**



అష్టముఖి రుద్రాక్ష అనగా ఎనిమిది ముఖముల రుద్రాక్ష. దీనికి ఎనిమిది ధారలుంటాయి. ఇది ప్రమథ గణాధిపతి విఘ్నేశ్వరుని స్వరూపము. దీనిని ధరించినవారికి సకల కార్యములందు పూర్ణ ఫలితము లభించును. తలపెట్టిన కార్యములు నిర్విఘ్నముగా పూర్తి చేయగలరు. శక్తిసామర్థ్యములు, బుద్ధి పెంపొందును.



Copyright © 2012 mulugu.com All Rights Reserved

**నవముఖి రుద్రాక్ష (9)**



నవముఖి రుద్రాక్ష అనగా తొమ్మిది ముఖముల రుద్రాక్ష. దీనికి తొమ్మిది ధారలుంటాయి. నవముఖి రుద్రాక్ష దుర్గా స్వరూపమునకు ప్రతీక. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఈ రుద్రాక్ష ధారణ వలన దుర్గాదేవి కృపకు పాత్రులగుదురు దీనిని ధరించిన మృత్యుభయము పోయి సర్వసుఖములు అనుభవింతురు. ఈ రుద్రాక్ష అత్యంత ఫలదాయకము మరియు శుభప్రదము అయినది. ఆత్మబలము పెంపొందించి ఆరోగ్యముగా నుంచును.

**దశముఖి రుద్రాక్ష (10)**



దశముఖి రుద్రాక్ష అనగా పది ముఖముల రుద్రాక్ష. దీనికి పది ధారలుంటాయి. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఇది జనార్దనుడైన విష్ణుమూర్తి స్వరూపము. దీనిని ధరించినవారికి సమస్త మానసిక రుగ్మతలు తొలగిపోయి జ్ఞానము, ఆత్మశక్తి, కార్య కుశలత పెంపొందును. రాజకీయ రంగమున పేరు ప్రతిష్ఠలు పెరుగును.

**ఏకాదశముఖి రుద్రాక్ష (11)**



ఏకాదశముఖి రుద్రాక్ష అనగా పదకొండు ముఖముల రుద్రాక్ష. దీనికి పదకొండు ధారలుంటాయి. ఇది శివ స్వరూపమైన ఏకాదశ రుద్రరూపానికి ప్రతీక. ఇదికూడా అరుదుగా లభించే రుద్రాక్ష. ఎవరికైతే ఏకముఖి రుద్రాక్ష లభించదో అట్టివారు ఏకముఖి స్థానములో దీనిని ధరింపవచ్చును. వారి గృహము ఎల్లవేళలా సంతోషముతో యుండి వారి కుటుంబ సభ్యులు కూడా సమాజంలో గౌరవింపబడుదురు. దీనిని శిఖయందు ధరించిన వెయ్యి అశ్వమేధ యాగములు చేసిన ఫలము, చంద్రగ్రహణ సమయంలో దానము చేసిన పుణ్యప్రాప్తి లభించును.

**ద్వాదశముఖి రుద్రాక్ష (12)**



ద్వాదశముఖి రుద్రాక్ష అనగా పన్నెండు ముఖముల రుద్రాక్ష. దీనికి పన్నెండు ధారలుంటాయి. ఇది ప్రపంచము నందలి అంధకారమును పారద్రోలి సమస్త ప్రాణికోటి మనుగడకు ఆధారమైన సూర్యభగవానుని స్వరూపానికి ప్రతీక. దీనిని ధరించిన సూర్యకృపను పొందినవారై తేజస్సు కలిగి, వారి అదృష్టము సూర్యకాంతివలె ప్రకాశించును. దీనిని ధరించినవారు మిక్కిలి గౌరవింపబడి ఎల్లవేళలా సంతోషముగా యుందురు.

**త్రయోదశముఖి రుద్రాక్ష (13)**



త్రయోదశముఖి రుద్రాక్ష అనగా పదమూడు ముఖముల రుద్రాక్ష. దీనికి పదమూడు ధారలుంటాయి. త్రయోదశముఖి రుద్రాక్ష దేవతల రాజైన ఇంద్రుని స్వరూపానికి ప్రతీక. -అందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారిపై అందరి దేవతల కృపా కటాక్షములు లభించును. ఇంద్రుడు ప్రధాన దేవత అయినందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారి కోరికలు ఫలించును.

**చతుర్దశముఖి రుద్రాక్ష (14)**



చతుర్దశముఖి రుద్రాక్ష అనగా పధ్నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి పధ్నాలుగు ధారలుంటాయి. చతుర్దశముఖి రుద్రాక్ష పరమశివుని స్వరూపానికి ప్రతీక. ఉపనిషత్తులలో ఇది శివుని నేత్రంగా చెప్పబడినది. ఇది కూడా అరుదుగా లభించే రుద్రాక్ష. దీనిని ధరించిన వారికి ఏ విధమైన కష్టములు రావు. అన్ని పాపములు వెంటనే పోవును. అన్ని రకముల వ్యాధులు వెంటనే శాంతించును. ఆరోగ్యము ప్రాప్తించును. భక్తి, ప్రేమ, దయాగుణములు పెంపొందును. ఇది ఏకముఖి రుద్రాక్ష వలె పవిత్రమైనది.

**గౌరీశంకర రుద్రాక్ష**



రెండు రుద్రాక్షలు సహజకృతిలో జంటగా కలిసి (అతుక్కుని) ఉండే దానిని గౌరీశంకర రుద్రాక్ష అని అంటారు. ఇది ఆదిదంపతులయిన పార్వతీ పరమేశ్వరుల స్వరూపానికి ప్రతీక. గౌరీశంకర రుద్రాక్ష శక్తివంత మయినది. ఇది ఏకముఖి రుద్రాక్ష లోటును తీర్చగల రుద్రాక్ష. దీనిని ఇంటిలో పూజామందిరము, ధనము ఉంచే పెట్టెలో ఉంచితే శుభములు కలుగును. దీనిని కలిగిన గృహము సుఖ సంతోషములతో విరాజిల్లును.

**ప్రకటనలు చూసి మోసపోవద్దు**

**రుద్రాక్ష పవిత్రతపట్ల ఎవ్వరికీ అపనమ్మకం లేదు కానీ ! వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏది అది ఎక్కడ లభిస్తుంది అన్నదే ! వంద సంవత్సరములకు పైగా శైవసంబంధిత క్రతువుల పరిజ్ఞానం, రుద్రాక్షల పట్ల స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి ములుగు వంశం వారు ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త పండిట్ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు గారి పర్యవేక్షణలో స్వచ్ఛమైన అన్ని ముఖాల రుద్రాక్షల కొరకు సంప్రదించండి.**

**ములుగు రుద్రాక్ష ఎంపోరియం**

**www.mulugu.com**

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills

ఫోన్. 040-65891748, 9014126121.



Copyright © 2012 mulugu.com All Rights Reserved

# వివిధ హోమాలు ఫలితాలు

"అగ్నిముఖావై దేవాః" అగ్నిముఖముగానే సమస్తమైనటువంటి దేవతారాధనలు జరుగుచున్నవి. వైదికాగ్ని యందు మంత్రపూర్వకముగా ఆయా దేవీదేవతలను ఆవాహన చేసి తత్ దేవతలను సంతృప్తిపరచు విధానమే హోమము. వివిధ కోరికలను అనుసరించి వివిధమైన హోమములు చెప్పబడినవి. ఆయా హోమములు చేయటం వలన పరమేశ్వరానుగ్రహముననుసరించి ఆయా కోరికలు సిద్ధిస్తాయి.

**లక్ష్మీగణపతి హోమము**

ఐశ్వర్యసిద్ధికి, ఆటంకములు లేకుండా కార్య విజయమునకు, ఇంటర్వ్యూలు మొదలైన వాటికి వెళ్ళే ముందు, విదేశీయత్నములు చేయుటకు పూర్వము, పదేపదే ఆటంకములు కలుగుచున్నప్పుడు, అధికారుల మెప్పునకు ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితములు కలుగుతాయి. గణపతిస్వామి చతుర్థీ ప్రియుడు గనుక చవితినాడు ఈ హోమము చేయించుకొనడము విశేషము.

**ఋణవిమోచక గణపతి హోమము**

ఋణపీడ అధికముగా ఉన్నప్పుడు దారిద్ర్యబాధ తీరుటకు, ఋణ ప్రయత్నములు చేయుటకు ముందు శుక్రవారం చవితి తిథి కలిసిననాడు ఈ హోమము చేయించడం వలన మంచి ఫలితాలు పొందవచ్చు.

**రుద్రపాశుపత హోమము**

పాశుపత ప్రక్రియలో తిరుగులేనిది. ఈ పాశుపత హోమము చేయించడము వలన పరమేశ్వరుడి పూర్ణానుగ్రహం లభిస్తుంది. వివిధ రకాల బాధలు, తీవ్రమైన కష్టాలు, తెలిసీ తెలియక చేసిన పాపాలు పటాపంచలైపోతాయి. చతుర్దశి సోమవారం కలిసిన తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**మన్యుపాశుపత హోమము**

శత్రుపీడా పరిహారానికి శత్రువులపై విజయమునకు, శత్రుస్తంభనకు, తీవ్రమైన గ్రహబాధల నుండి ఉపశమనము పొందుటకు, వ్యతిరేక ఫలితాల నుండి తప్పుకొని అనుకూల ఫలితాలు సాధించడానికి, కోర్టుకు సంబంధించిన వ్యవహారములలో విజయం పొందడానికి ఈ హోమము ఎంతో ఉపకరిస్తుంది. శనివారంనాడు ఈ హోమం చేయడం చాలా మంచిది.

**కుబేర పాశుపత హోమము**

వ్యాపారాభివృద్ధిని, ఐశ్వర్యమును కలుగజేసే ఈ హోమము లక్ష్మీప్రదము. ఐశ్వర్యాధిదేవత అయిన కుబేరునకు సంబంధించినది. పెద్ద మొత్తములో బ్యాంక్‌లో డబ్బు నిల్వ చేయునప్పుడు ఈ హోమము చేయించుకొనడము మంచిది. ఆర్థిక పురోగతి కోరుకునే వారు స్థిరమైన ఐశ్వర్యమునకు స్వాతి నక్షత్రం శుక్రవారం కలిసిననాడు ఈ హోమము చేయించుకొనుట వలన మంచి ఫలితాలు సాధించవచ్చు.

**అమృత పాశుపత హోమము**

అపమృత్యు యోగమును నివారించి అఖండ ఆయురారోగ్యములను ప్రసాదించే అద్భుతమైన హోమమే అమృత పాశుపత హోమము. తీవ్రమైన అనారోగ్యము, విష జ్వరాలు, ఆరోగ్యపరముగా సంభవించే వివిధ రకాల బాధల నుండి విముక్తి పొందుటకు దీర్ఘాయువునకు ఈ హోమము ఉపకరిస్తుంది. మృత్యుంజయ మహామంత్రజపము చేసి ఈ హోమము చేయుటవలన మంచి ఫలితం సిద్ధిస్తుంది.

**కన్యాపాశుపత హోమము**

వివాహము ఆలస్యమవుతున్నప్పుడు, జాతకము నందలి వైవాహిక భావ దోష పరిహారము కొరకు ఈ హోమము చేస్తారు. ఈ హోమము చేయుట వలన శీఘ్రగతిన వివాహ సంబంధములు కుదురుతాయి. యువతీ, యువకులకు కళ్యాణయోగమును సంప్రాప్తింపజేసే శుభప్రద హోమమే కన్యాపాశుపత హోమము.

**నవగ్రహ పాశుపత హోమము**

వ్యతిరేక దిశలో దశాంతర్దశనాథులు ఉన్నప్పుడు అనేకమైన గ్రహములు వ్యతిరేక స్థానములలో ఉన్నప్పుడు తీవ్రమైన గ్రహపీడ కలిగినప్పుడు గ్రహమౌఢ్యములో జన్మించినప్పుడు నవగ్రహ దుష్ఫలితముల నుండి రక్షణ పొందుటకు నవగ్రహముల పూర్ణానుగ్రహమునకు ఈ హోమము ఉపకరిస్తుంది. పుష్యార్క సప్తమీ యోగము నాడు ఈ హోమము విశేష ఫలప్రదము.

**అఘోరపాశుపత హోమము**

ఎంతో శక్తివంతమైనది. ఈ ప్రక్రియ తెలిసినవారు చాలా అరుదు. ప్రయోగ బాధల నుండి విముక్తి పొందడానికి ఇంతకు మించిన మార్గం లేదు. శతృపీడా పరిహారార్థం, జాతకము నందలి ఏలినాటి శని, అర్ధాష్టమ శని, శని మహర్దశ, శని అంతర్దశా సత్ఫలితాలకు ఈ హోమము ఉపయుక్తమైనది. శనివారం పుష్యమీ నక్షత్రము చతుర్దశినాడు ఈ హోమము చేయుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**మహాపాశుపత హోమము**

పాశుపతములలో మహాపాశుపతమునకు అత్యున్నతమైన స్థానం ఉన్నది. ఈ హోమము చేయుట వలన శివానుగ్రహం సిద్ధిస్తుంది. జాతకమునుసరించి ఉండే పదహారు విధములైన



Copyright © 2012 mulugu.com All Rights Reserved

MULUGU.COM

కాలసర్పదోషముల నుండి రక్షణ పొందుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. విధివిధానముగా ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**భృగు పాశుపత హోమము**

భృగు షట్క దోషము, భృగాష్టమ దోషము, షష్ఠాష్టక దోషము ఉన్నప్పుడు, జీవితములో విలాసములకు, సుఖములకు కారకుడైన శుక్రుని యొక్క వ్యతిరేక ఫలితముల నుండి రక్షణ పొందుటకు భృగు పాశుపత హోమము ఉపకరిస్తుంది. స్వాతి నక్షత్రం శుక్రవారంనాడు ఈ హోమము చేయుట అత్యంత శుభప్రదం. శుక్రమౌఢ్యములో జన్మించిన వారు ఈ హోమము చేయించుకొనుట మంచిది. ఈ హోమము ద్వారా శుక్ర దశాంతర్దశలు నడుస్తున్నవారు సత్ఫలితములు పొందవచ్చు.

**మేధాదక్షిణామూర్తి హోమము**

మేధాదక్షిణామూర్తి హోమము చేయుట వలన విద్యాభివృద్ధి కలుగుతుంది. మేధస్సు పెరుగుతుంది. ముఖవర్చస్సు పెంపొందుతుంది. సమయస్ఫూర్తి ఏర్పడుతుంది. వివేకము సత్ప్రవర్తన పెంపొందుతాయి. తీవ్రమైన ఒత్తిడుల నుండి విముక్తి కలిగి మనశ్శాంతి ఏర్పడుతుంది. కార్తీక పౌర్ణమినాడు ఈ హోమము చేయించడం వలన సత్ఫలితాలు కలుగుతాయి.

**సుదర్శన హోమము**

వైష్ణవంలో ఎంతో విశిష్టమైనది సుదర్శన హోమము. ఏ దారీ తోచనప్పుడు ఈ హోమము చేయుట వలన సరియైన మార్గము లభిస్తుంది. శత్రుబాధల నుండి విముక్తికి సమస్తమైన భూత, ప్రేత, పిశాచ బాధా నివారణకు, ప్రయోగముల నుండి రక్షణకు, ఉద్యోగపరంగా వచ్చే చిక్కుల నుండి రక్షణ పొందడానికి ఉపయుక్తమైన హోమము.

**సరస్వతీ హోమము**

విద్యాధిదేవత అయిన సరస్వతీ హోమము చేయించుకొనడం వలన విద్యా లాభం కలుగుతుంది. వ్యాకరణము, సంగీతము, సాహిత్యము, వీణా, వేణువు, మొదలైన సాంప్రదాయ వాయిద్యములలో, సంగీత కళలలో ప్రావీణ్యత, మనో నిర్మలత్వము, చక్కని వాక్కు లభిస్తాయి. మూలా నక్షత్రంనాడు ఈ హోమము చేయించడం విశేషం.

**చండీ హోమము**

నవరాత్రులలో మహర్నవమినాడు ఈ హోమము చేయడం ఆచారంగా వుంది. అపరాజితగా పేరు పొందిన చండీ హోమం చేయించడం వలన రాజకీయాలలో గెలుపు, ఉద్యోగ పదోన్నతి, అశక్యమైన కార్యముల యందు సహితము విజయము సిద్ధిస్తాయి. రాహుగ్రహ పీడా పరిహారానికి ఇంతకు మించిన మంచి మార్గం లేదు. “కలౌచండి వినాయకౌ” కలియుగంలో చండీ, వినాయకులు ప్రత్యక్ష ఫలప్రదులు.

**మహాలక్ష్మీ హోమము**

అష్టైశ్వర్యములకు అధిదేవతైన మహాలక్ష్మీ హోమము విధివిధానముగా చేయుట వలన సిరిసంపదలు ధనధాన్య సమృద్ధి శుభయోగము, అదృష్టము, అఖండ సౌభాగ్యము, ఓజస్సు, తేజస్సు కలుగుతాయి. దీపావళి పండుగనాటి అర్ధరాత్రి ఈ హోమం చేయడం వలన లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది. మాసములలో శ్రావణ మాసము, నక్షత్రములలో స్వాతి, శ్రవణా నక్షత్రములు ఈ హోమమునకు విశేషమైనవి.

**మహాకాళీ హోమము**

అపమృత్యునివృత్తికి, అంతఃశత్రు బహిఃశత్రు బాధా నివారణకు, ప్రయోగ బాధా నివృత్తికి, భూత, ప్రేత, పిశాచ ఉగ్రగ్రహ పీడా పరిహారానికి, భూత, భవిష్యత్ వర్తమానములలో రక్షా కవచమై రక్షించే అద్భుతమైన మహత్తర శక్తివంతమైనటువంటి హోమము మహాకాళీ హోమము. ఈ హోమము సాయంసంధ్యా సమయంలో చేయడం చెప్పదగినది. శాంతి కర్మలయందు చంద్రకళలు వృద్ధి చెందుతున్నప్పుడు ఉగ్రకర్మలయందు చంద్రకళలు క్షీణించినప్పుడు ఈ హోమము చేయాలి.

**వనదుర్గాంబ హోమము**

తిరుగులేని సత్ఫలితాలను ఇచ్చే హోమములలో శిరోమణి వంటిది వనదుర్గాంబ హోమము. ఆశ్వీయుజ కార్తీక మాసములు ఈ హోమమునకు విశేషమైనవి. ఉన్నత పదవీ యోగము, విదేశీ యానము, చిరకాలముగా తీరని వివాదాలు, కోర్టు తగాదాలు, వ్యతిరేక గ్రహస్థితి, సర్వగ్రహ బాధా పరిహారానికి శుభపరంపరకు అన్నివిధములైన బాధలు, భయాలు, పీడలు తీరి శాంతి సంతోషం చేకూరుటకు దేవీకృపకు విశేషమైన హోమము.

**అశ్వారూఢాంబా హోమము**

ఈ హోమము గురించి తెలిసినవారు చాలా అరుదు. అశ్వారూఢాంబా హోమము చేయించుట వలన సంఘములో గౌరవ ప్రతిష్ఠలు, పేరు, పలుకుబడి, అధికారుల మెప్పు, ఉన్నత పదవి, విలాసవంతమైన వస్తు సమృద్ధి, అఖండ కీర్తితో కూడిన ఐశ్వర్యము, అన్నీ సమృద్ధిగా చేకూరుతాయి. విశేషించి వ్యాపార స్థానమునకు, పేరు ప్రఖ్యాతులు రావడానికి, వ్యాపారము లాభదాయకముగా సాగుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. పౌర్ణమీ తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**గమనిక :- హోమము యొక్క ఫలము కచ్చితముగా నిర్దేశించగలిగినవాడు ఆ పరమేశ్వరుడే! మనది కేవలం ప్రయత్నం మాత్రమే.**

సంప్రదించవలసిన చిరునామా : www.mulugu.com
H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
ఫోన్. 040-65891748, 9014126121.



MULUGU.COM
Copyright © 2012 mulugu.com All Rights Reserved